# ఉమెన్స్ కాలేజీలో ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సు ప్రారంభం

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 10 : నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ విద్యాసంవత్సరం నుంచి బీఎస్సీ ఫ్యాషన్ డిజైనింగ్, టెక్నాలజీ కోర్సును ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టినట్లు ప్రిన్సిపాల్ పద్మావతి గురువారం తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారతను పెంపొందించేందుకు కృషి చేస్తున్నదన్నారు. అందులో భాగంగా రాష్ట్రంలోని మూడు డిగ్రీ కళాశాలల్లో నూతన కోర్సులను అందుబాటులో తెచ్చిందన్నారు. దోస్త్ చివరి రిజిస్ట్రేషన్ ద్వారా ఈ కోర్సులో ప్రవేశాలు పొందవచ్చని ఆమె పేర్కొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలకు ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సు మంజూరు

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు ఈ విద్యా సంవత్సరం ఫ్యాషన్ డిజైన్ అండ్ టెక్నాలజీ కోర్సు మంజూరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ జి. పద్మావతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 13లోగా దోస్త్ ఆన్‌లైన్ సర్వీసెస్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

EENADU

# నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో సద్భావనా దివాస్







ఖమ్మం బ్యూరో,ధ్వని న్యూస్:నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో డివైఓ అన్వేష్ చింతల గారి ఆదేశాల మేరకు, అకౌంటెంట్ భానుచందర్ గారి ప్రోత్సాహంతో, పువ్వాడ నగర్ జాగృతి యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షారుక్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధాని అయినటువంటి రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సద్భావనా ??దివాస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .

ఇందులో భాగంగా రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాలనివేసి వారి గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించి ఆయన లాగా అందరూ భారతరత్న లాగా ఎదగాలని విద్యార్థులకు తెలియజేసి సద్భావనా ??దివాస్ ప్రతిజ్ఞ చేసి ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుష్మ స్వరాజ్ అనే విద్యార్థిని పాడిన దేశభక్తి గేయాన్ని మెచ్చుకొని నెహ్రూ యువ కేంద్ర అకౌంట్స్ మరియు ప్రోగ్రామ్ అధికారి శ్రీ కమ్మర్తపు భానుచందర్ మెచ్చుకొని నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల బృందం ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ శ్రీ రామ కుమారస్వామి మరియు శ్రీమతి మర్జియానా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కళాశాల యజమానియానికి పువ్వాడ నగర్ జాగృతి యూత్ అసోసియేషన్ వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్మీ జవాన్ల కోసం రాఖీల తయారీ




ఖమ్మంస్పోర్ట్స్, ఆగస్టు21: దేశసరిహద్దుల్లో ఉన్న ఆర్మీ సిబ్బంది కోసం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు మూడు రోజులుగా ప్రత్యేకంగా రాఖీలు తయారు చేశారు. రాఖీ పర్వదినం రోజున వారికి వెన్ను దన్నుగా నిలిచేందుకు దేశంలోని సోదరీమణులు మొత్తం మీ వెంటే ఉన్నారంటూ అభయం ఇచ్చేందుకు వీటిని తయారు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. సోమవారం సంస్కృతి ఫౌండేషన్ బాధ్యులకు రాఖీలను అందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు రామకుమారస్వామి, మార్జియానా పాల్గొన్నారు.

# అందుబాటులోకి ఫ్యాషన్ డిజైనింగ్,టెక్నాలజీ కోర్స్

ఖమ్మం (ఫాస్ట్ న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతను పెంపొందించే దిశలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలల్లో వృత్తి నైపుణ్యాలను పెంపొందించే కోర్సులను ప్రవేశ పెట్టేందుకు రంగం సిద్ధం చేసింది. అందులో భాగంగా రాష్ట్రంలోని మూడు కళాశాలల్లో హైదరాబాదు నగరంలోని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం కోఠీలోను ఆంధ్ర మహిళా సభ కళాశాల, ఖమ్మం లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోనూ బీఎస్సీ ఫ్యాషన్ డిజైనింగ్,టెక్నాలజీ కోర్సును ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టారు. నూతన తరం ఆశలు అభిమతాలను పరిగణలోకి తీసుకొని దీనిని జెన్ జడ్ కోర్సుగా ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ బిఎస్సి ఫ్యాషన్ డిజైనింగ్ మరియు టెక్నాలజీ కోర్సుకు 10o2,ఇంటర్మీడియట్ కోర్స్ లలో ఏ గ్రూప్ చదివినవారయినా అర్హులే.ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనూ పరిసర జిల్లాల్లోనూ ఇంటర్మీడియట్ పూర్తి చేసి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగం లేదా స్వయంగా వ్యాపారవేత్తలుగా ఎదగాలనే అభిలాష కలిగిన ఔత్సాహిక యువతులు ఈ కోర్సు ప్రవేశం పొందటానికి చివరి తేదీ ఈ నెల 13 సోమవారం కనుక త్వరితగతిన దోస్త్(డిగ్రీ ఆన్ లైన్ సర్వీసెస్)లో రిజిస్ట్రేషన్ చేసుకోవలసిందిగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.పద్మావతి కోరుతున్నారు.

ఫాస్ట్ న్యూస్
Fast News
Fast news Page 2 11 Aug 2023
https://epaper.fastnewstelugu.net/clip/3024



## బాధ్యతలను గుర్తించాలి: జడ్జి ఆశారాణి

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 26: ఎవరైనా హక్కుల గురించి ప్రశ్నించే ముందు వారి బాధ్యతలను గుర్తించాలని ఖమ్మం ఫస్ట్ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కె.ఆశారాణి అన్నారు. నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన 'మహిళా సమానత్వ దినోత్సవం'లో ఆమె మాట్లాడారు. ప్రిన్సిపాల్ పద్మావతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి

ఖమ్మం మామిళ్లగూడెం: మహిళలకు ఆర్థిక, సాంఘిక, రాజకీయ, న్యాయ సమానత్వం అవసరమని జిల్లా ఫస్ట్ అడిషనల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి కె.ఆశారాణి న్నారు. ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ జి.పద్మావతి అధ్యక్షతన మహిళా సమానత్వ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. వరకట్న నిషేధ చట్టం, ప్రసూతి సెలవులు, సమాన పనికి సమాన వేతనం, సమానత్వపు హక్కు వంటి అంశాలను తెలియజేసే ఆర్టికల్ 14, ఆస్తి హక్కులకు సంబంధించిన చట్టాలను వివరించారు. మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ విద్యాప్రవీణ, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ రాకేశ్, వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, మార్జియానా, రాజిరెడ్డి, రాంకుమార్, హదసారాణి, పద్మారాణి, ఇందిర, చరిత, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఎస్సీ ఫ్యాషన్ డిజైనింగు, టెక్నాలజీ కోర్సును సద్వినియోగం చేసుకోండి

**కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి**

**ఖమ్మం (ఫాస్ట్ న్యూస్)**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యా సంవ్సర%శీ% నుండి బీఎస్సీ ఫ్యాషన్ డిజైనింగు, టెక్నాలజీ (సెక్టార్ స్కిల్ కోర్స్) కోర్స్ ప్రభుత్వం రాష్ట్రంలో మూడు కళాశాలలకు మంజూరు చేసింది.

అవి మహిళా డిగ్రీ కళాశాల కోఠి, హైదరాబాద్,ఆంధ్ర మహిళా సభ హైదరాబాద్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం.ఈ కోర్సే చేరే విద్యార్థులకు చదువుతో పాటు శిక్షణ వుంటుందని పేర్కొన్నారు.

ఈ కోర్సు పూర్తి చేసిన తర్వాత ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని,వాటిని అంది పుచ్చుకోవాలి అనుకునే వారు ఈ నెల 28 వ తేదీ నుండి దోస్త్ స్పెషల్ డ్రయివ్ ఫేజ్ ద్వారా ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆన్ లైన్లో రిజిస్టర్ చేసుకోవాలి అని కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. పద్మావతి తెలిపారు.

తెలుగు దినపత్రిక
ఫాస్ట్ న్యూస్
Fast News
వాస్తవమైన వార్తలకు ఆధారం
Fast news Page 3 22 Aug 2023
https://epaper.fastnewstelugu.net/clip/3341

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org

గొప్ప పేరు తేవాలని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, హాకీలో దేశాన్ని ఉన్నత స్థానంలో నిలిపిన మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని జాతీయ క్రీడల దినోత్సవంగా

ప్రాంగణాలు ఏర్పాటు చేసినట్లు, అన్ని క్రీడా ప్రా%శీ%గణాల్లో కిట్స్ అందుబాటులో ఉంచుతున్నట్లు, వీటిని సద్వినియోగం

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో దోస్త్ స్పెషల్ ఫేస్ అడ్మిషన్ ప్రారంభం

ఖమ్మం టౌన్, ఆగస్టు29:(జనంసాక్షి)

డిగ్రీలో చేరడానికి దోస్త్ స్పెషల్ ఫేస్ అడ్మిషన్ ప్రక్రియ ఆగస్టు 28వ తేదీన ప్రారంభం అయినది. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సీటు పొందాలనుకునే విద్యార్థినిలు 400 రూపాయలతో దోస్త్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి సెప్టెంబర్ 4వ తారీఖు వరకు గడువు ఉన్నది అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి పద్మావతి గారు ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్ కొరకు కళాశాలకు వచ్చి దోస్త్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ప్రిన్సిపాల్ గారు తెలిపారు.





# మహిళలకు న్యాయ సమానత్వం అవసరం

**ఖమ్మం లీగల్:** మహిళలకు ఆర్థిక, సాంఘిక, రాజకీయ, న్యాయ సమానత్వం అవసరమని మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె.ఆశారాణి తెలిపారు. ఖమ్మంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం మహిళా సమానత్వ దినోత్స వాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్జి పలు చట్టాలు, సమానత్వపు హక్కుపై అవగాహన కల్పిం చడంతో పాటు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారతా విభాగం కన్వీనర్ డాక్టర్ విద్యాప్రవీణ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ రాకేష్, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తో పాటు డాక్టర్ మార్జియానా, డాక్టర్ రాజిరెడ్డి, రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.




**మాట్లాడుతున్న జడ్జి ఆశారాణి**

# 4 వరకు ప్రవేశాలకు గడువు

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: డిగ్రీలో చేరేందుకు 'దోస్త్' ప్రత్యేక విడత ప్రవేశాలకు సెప్టెంబరు 4 వరకు అవకాశ ముందని ఖమ్మం ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.పద్మావతి మంగళవారం తెలిపారు. తమ కళాశాలలో సీటు కావాలనుకునే వారు రూ.400తో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం వేడుకలు



**ఖమ్మం (ఫాస్ట్ న్యూస్)**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ జి పద్మావతి అధ్యక్షతన తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు.అనంతరం గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలను అలంకరించారు. ఈ కార్యక్రమానికి ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం ఆచార్యులు డాక్టర్ తరపట్ల సత్యనారాయణ విశిష్ట అతిథిగా విచ్చేసి తెలుగు భాషా పరిరక్షణ-యువత పాత్ర అనే అంశంపై మాట్లాడుతూ నేడు తెలుగు భాషకు తగినంత ఆదరణ లేకుండా పోతుందన్నారు. పోషకులు తగ్గిపోవడం వల్ల సాహిత్య సంస్థల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఆంగ్ల భాషపై ఉన్న మోజు వల్ల తెలుగును మాతృభాషగా కలిగి ఉన్నా ఇంటిలోనే సరిగా భాష మాట్లాడకపోవడం వల్ల అటు ఇంగ్లీషు భాష ఇటు తెలుగు భాష రాకుండా పోవడం శోచనీయమన్నారు.తెలుగు భాష వికాసం,సంస్కృతి వైభవాన్ని గుర్తు చేశారు.పాల్కుర్కి దాశరథి కాళోజి సినారే వంటి మహనీయులను కన్నా ఈ తెలంగాణ ఖ్యాతిని దశదిశలా చాటాలని మాతృభాషలో చదవడం వల్ల ఆయా అంశాలు సులభంగా అర్థం కావడంతో పాటు ఇతర భాషలపైన పట్టు పెరుగుతుందన్నారు. భాషను పరిరక్షించేందుకు తమ వంతు తోడ్పాటును అందించాలని అందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ వెంకటేశ్వర్లు,తెలుగు విభాగం డాక్టర్ ఎన్ విద్యాప్రవీణ, డాక్టర్ జడ్. మార్జియనా, ఐక్యూఎస్సీ కోఆర్డినేటర్ రాకేష్, శ్రీరామతో పాటుగా ఇతర అధ్యాపకులు పాల్గొని విజయవంతం చేశారు.

ఫాస్ట్ న్యూస్ తెలుగు దినపత్రిక Fast News వాస్తవమైన వార్తలకు ఆధారం
Fast News Page 3 30 Aug 2023
https://epaper.fastnewstelugu.net/clip/3568

# దోస్త్ స్పెషల్ ఫేస్ అడ్మిషన్ ప్రక్రియకు అవకాశం

## కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.పద్మావతి




**ఖమ్మం (ఫాస్ట్ న్యూస్)**

డిగ్రీ విద్యను అభ్యసించడానికి కళాశాలలో ప్రవేశం పొందే దోస్త్ స్పెషల్ ఫేస్ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి పద్మావతి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మంలో సీటు పొందాలనుకునే విద్యార్థినీలు 400 రూపాయలతో దోస్త్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి సెప్టెంబర్ 4వ తారీఖు వరకు గడువు ఉందన్నారు. అడ్మిషన్ కొరకు కళాశాలకు వచ్చి దోస్త్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.

ఫాస్ట్ న్యూస్ తెలుగు దినపత్రిక Fast News వాస్తవమైన వార్తలకు ఆధారం
Fast News Page 3 30 Aug 2023
https://epaper.fastnewstelugu.net/clip/3570

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org

లో ప్రభుత్వం ఎదుర్కోవాల్సి ఉంటుంది అన్నారు.. స్వయంగా ఈ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు అసెంబ్లీ సాక్షిగా

సాజిత్,నిరుద్యోగులు సతీష్,నారాయణ,రత్నాకర్, ఉష, అనూష సంధ్య,తదితరులు పాల్గొన్నారు..



# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినికి ఎం.ఎస్.సి. జంతుశాస్త్రం లో ఉత్తమ ర్యాంక్

ఖమ్మం టౌన్,,ఆగస్టు30(జనంసాక్షి) ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం నందు బి.ఎస్.సి. చదువుతున్న విద్యార్థిని భూక్యా శ్రీచందన పి. జి. జంతుశాస్త్రం విభాగం లో తెలంగాణా రాష్ట్రం నిర్వహించిన పోటీ పరీక్ష యందు 59 వ ర్యాంకు ను సాధించింది. ఇందుకు గాను విద్యార్థిని ప్రోత్సహిస్తూ కళాశాల ప్రధానాచార్యులు డా. జి. పద్మావతి ప్రశంసించారు. జంతు శాస్త్ర విభాగాధిపతి రాంకుమార్ విద్యార్థినిని సత్కరించారు. ఈరోజు కార్యక్రమం లో ఐక్యూఏసి కో ఆర్డినేటర్ రాకేష్, కృష్ణవేణి మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.



# తెలుగు భాషను పరిరక్షించాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న డా.సత్యనారాయణ

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: తెలుగు భాషకు ఆదరణ తగ్గటం ఆందోళనకరమని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఆచార్యుడు డాక్టర్ తరపట్ల సత్యనారాయణ అన్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తొలుత గిడుగు రామమూర్తి చిత్రపటానికి నివాళి అర్పించారు. తెలుగు భాషను పరిరక్షించుకోవాలని సూచించారు. తెలుగు భాష వికాసం, సంస్కృతి వైభవాన్ని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ జి.పద్మావతి, వైస్ ప్రిన్సిపల్ సీహెచ్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు విద్యాప్రవీణ, మార్గియానా, రాకేశ్ శ్రీరామ పాల్గొన్నారు.

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org



# జన్యువులు ఆరోగ్య సంబంధాలపై అవగాహన

## సంచార వాహనం ద్వారా విద్యార్థులకు ప్రదర్శన

ఖమ్మం బ్యూరో,సెప్టెంబర్ 01(జనంసాక్షి)
సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ హైదరాబాద్ వారు సంచార వాహనం ద్వారా విద్యార్థులకు జన్యువులు ఆరోగ్య సంబంధాలపై అవగాహన కల్పించడానికి సంకల్పించారు అటువంటి వాహనం మద్దిలపల్లి లో గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలను చేరింది. ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల బయాలజీ విద్యార్థులు నేడు సీసీఎంబి సంచార ఎక్సిబిషన్ ను సందర్శించారు. ఆ వాహనం చుట్టూ ఏర్పాటు చేసిన డిజిటల్ స్క్రీన్ ల ద్వారా మానవుల ఆరోగ్యంలో జన్యువుల పాత్ర పాత్రను రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థులు వివరించగా తెలుసుకున్నారు. విద్యార్థులతోపాటు వృక్ష మరియు జంతుశాస్త్ర అధ్యాపకులు పి.కృష్ణవేణి మరియు జి.రామ్కుమారస్వామి సంచార వాహన ప్రదదర్శనను తిలకించారు. ఈ విధంగా ఆరోగ్యంపై జన్యువుల ప్రభావం గురించి, సంచార వాహనం ద్వారా విద్యార్థులకు జ్ఞానాన్ని అందిస్తున్న సీసీఎంబి వారికి, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందానికి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.పద్మావతి కృతజ్ఞతలు తెలియచేశారు.



గ్రా
చంద్రుగొండ
మండల పరిధి
కనకం తనూ
ప్రియాంక శుక్ర
పరీక్షించి మంద
సూచించారు.
పాల్గొన్నారు.



తుమ్మల మద్దతుదారుల ప్రత్యేక సమావేశం..

నమస్తే తెలంగాణ

# మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినికి ర్యాంక్

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 30: నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బీఎస్సీ విద్యార్థిని శ్రీచందనకు పీజీ జంతుశాస్త్రం ప్రవేశ పరీక్షలో 59వ ర్యాంక్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాంకుమార్, రాకేష్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.